

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 59 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 29, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఎంక్వైరీలతో ఏం.. సాధిద్దామని !










డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



విచారణ పేరుమీద వేధింపులు

పార్టీని విచ్ఛిన్నం చేయడమే ప్రధానమా

సడన్గా తెర మీదికి వస్తున్న కేసుల విచారణలు

ప్రజాసేవ కన్నా పాత పగలకే విలువ ఇస్తున్నారు

ఫోన్ టాపింగ్ కేసుల్లో దాగి ఉన్న మర్మమేంది

కెసిఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేయడంలో దాగున్న శక్తులెవరెవరు

తెలంగాణ అస్తిత్వంపై దెబ్బ కొడుతున్నారా

ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిగా విశ్వాసం సన్నగిల్లుతుంది

ప్రజల్లో బలపడుతున్న బీఆర్ఎస్ పార్టీ

ప్రభుత్వం పగబడుతుంది ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరిస్తున్నారు.

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ప్రభుత్వాల తీరును ప్రశ్నిస్తున్నందున వేధింపుల వేగం పెరిగిపోతుందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. కక్ష సాధింపులు చర్యలతో సాధించేదేముందో తెలియదు గానీ గత ప్రభుత్వం కక్ష కట్టిందని ప్రస్తుత ప్రభుత్వం కక్షగడుతుండడం ప్రజాస్వామ్య విలువలకు పూర్తి విరుద్ధమన్నారు. పలు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడమని తెలుపుతూనే బీఆర్ఎస్ పార్టీ నేతలను ధైర్యంగా ఎదుర్కోలేక చాటు మాటు దెబ్బ కొడుతూ విచారణ పేరుమీద వేధిస్తున్నారన్నారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. రాజకీయాల్లో ప్రతిపక్ష పార్టీలు ఎంత బలంగా విమర్శిస్తే ప్రభుత్వాలు అంతే బలంగా పనిచేయగలరని గుర్తు చేశారు. ప్రజలకు చేయాల్సిన సంక్షేమాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలకు ప్రజాస్వామ్య వాదులకు ప్రభుత్వం తరపున బాధ్యత కలిగిన నాయకులు సమాధానాలు చెబితే సరిపోతుందన్నారు. ప్రజారక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు పాటుపడే పోలీస్ వ్యవస్థ నేడు తెలుగు రాష్ట్రాల్లో ఏ విధమైన స్థితికి చేరువైందో తెలుగు ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారన్నారు. ఎవరిపైననైనా కేసులు కట్టడమే బాధ్యతగా భావిస్తే ప్రజాసేవను కూడా అంతకుమించి

- మిగతా 2లో..

## విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

బారామతి వద్ద విమానం కూలి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

ప్రమాదంలో పైలట్లు, భద్రతా సిబ్బంది సహా మొత్తం ఐదుగురి దుర్మరణం

ముంబై నుంచి బారామతి వెళ్తుండగా ల్యాండింగ్ సమయంలో ఘటన

స్థానిక సంస్థల ఎన్నికల సభలకు వెళ్తుండగా జరిగిన విషాదం



2

## గల్లీ నుంచి ఢిల్లీ వరకు కేసీఆర్ మీద చెప్పే అబద్ధం అదే: కేటీఆర్

కేసీఆర్ ఏడెనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని చెబుతున్నారని ఆగ్రహం

పార్లమెంటులో బీజేపీ ఎంపీ అప్పు గురించి అడిగితే రూ.3.5 లక్షల కోట్లు అని తేలిందని వెల్లడి

ఈరోజు ఓపిక లేని వ్యక్తి తెలంగాణను పాలిస్తున్నారని సీఎంపై ఆగ్రహం

2



## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా రాక, ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ప్రచారం

2

### మేడారంలో భక్తులకు ధరల షాక్.. ఆకాశాన్నంటిన రేట్లు.. చెట్టు నీడకూ అద్దె వసూలు!

ప్రారంభమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర

భక్తులను బెంబేలెత్తిస్తున్న ఆకాశాన్నంటిన ధరలు

చెట్టు కింద నీడకు కూడా అద్దె వసూలు చేస్తున్న వైనం

ధరల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని భక్తుల విజ్ఞప్తి

2





## వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం: రాష్ట్రపతి ముర్ము

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం



మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రయాణిస్తున్న చిన్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు పైలట్లు, భద్రతా సిబ్బంది సహా మొత్తం ఐదుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన నాలుగు బహిరంగ సభల్లో పాల్గొనేందుకు అజిత్ పవార్ ఈ ఉదయం ముంబై నుంచి బారామతికి బయలుదేరారు. ఉదయం 8 గంటలకు ముంబై నుంచి టేకాఫ్ తీసుకున్న విమానం, గంట తర్వాత బారామతి ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ప్రమాదానికి గురైంది. విమానంలో ప్రయాణిస్తున్న ఐదుగురూ అక్కడికక్కడే మృతి చెందినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) వర్గాలు ధ్రువీకరించాయి. ప్రమాద స్థలంలో విమానం శకలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. మంటలు, దట్టమైన పొగలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్సులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ హఠాత్పరిణామంతో మహారాష్ట్ర రాజకీయ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి.

## గల్లీ నుంచి ఢిల్లీ వరకు కేసీఆర్ మీద చెప్పే అబద్ధం అదే: కేటీఆర్


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకటే అబద్ధం చెబుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో ఏడెనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారని వారు చెబుతున్నారని, కానీ పార్లమెంటులో బీజేపీ ఎంపీ ఒకరు అడిగిన ప్రశ్నకు స్పష్టమైన సమాధానం వచ్చిందని అన్నారు. కేసీఆర్ హయాంలో రూ.3.5 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని తేలిందని, అందులో కేసీఆర్ గద్దెను ఎక్కే నాటికి రూ.72 వేల కోట్ల అప్పు తెలంగాణకు ఉందని తెలిపారు. అంటే కేసీఆర్ పదేళ్ల కాలంలో చేసిన అప్పు రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే అన్నారు. ఆ అప్పు తో కూడా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ఆరూరీ రమేశ్ 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించారని, కానీ 2023లో 16 వేల ఓట్లతో ఓడిపోయారని అన్నారు. కానీ ఈసారి భారీ మెజారిటీతో వర్ధన్నపేటలో ఆరూరి రమేశ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే దయచేసి కొత్త, పాత అని చూడవద్దని, అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోజు ఓపిక లేని, తెలివి లేని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నిత్యం కేసీఆర్‌పై విమర్శలు చేయడం తప్ప ఏదీ లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఈ రెండున్నర సంవత్సరాలలో లక్షల కోట్ల అప్పులు చేసి ఏం చేశారని ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు. అయినప్పటికీ అప్పులు ఎందుకయ్యాయని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలు మొదలు ప్రతి ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌ను చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. టిక్కెట్ ఎవరికి ఇచ్చారనే విషయం ఆలోచించవద్దని, గులాబీ కండువా కప్పుకుని వస్తే కేసీఆర్‌గా భావించి ఓటు వేయాలని సూచించారు. కుటుంబం అన్నాక విభేదాలు ఉంటాయని, కానీ బీఫామ్ ఇచ్చాక అందరూ కలిసి పోవాలని అన్నారు. 'గులుగుడు గులుగుడే గుద్దుడు గుద్దుడే' అని వ్యాఖ్యానించారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా రాక, ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ప్రచారం

### ప్రచారం కోసం అమిత్ షా, నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలిపిన రామచందర్ రావు

### 10 రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వెల్లడి

### అమెరికా నుంచి తిరిగి వచ్చాక కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం జాతీయ నేతలు కూడా వస్తున్నారని ఆయన వెల్లడించారు. పది రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామని, ఉత్తర తెలంగాణలో ఒక సభ, దక్షిణ తెలంగాణలో మరో సభ నిర్వహిస్తామని అన్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన, ఈ నెలాఖరున స్వదేశానికి రానున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల కోసం ప్రచారం చేస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాలగూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటిస్తారు. ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు 890 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది బీజేపీ అభ్యర్థులు ఉన్నారు.

# ఎంక్వైరీలతో ఏం సాధిద్దామని

మొదటి పేజీ తరువాయి






బాధ్యతగా భావించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై పోలీసు యంత్రాంగంపై లేదా అంటూ గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనలో భాగంగా ప్రధాన ఇంగ్లీష్ పత్రిక మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల్లోగా 23 లక్షల కోట్ల ఉద్యోగాలు ఇచ్చామని తెలపడంలో ఎంతటి బాధ్యతరాహిత్యం ఉందో తెలుగు ప్రజలు విస్తూపోతున్నారన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఆంధ్ర పాలకుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలనే పోరాటపటిమలు బలపడుతున్నట్లుగా కనిపిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ పాలకులు పాటించిన విధానాలపై ఒక్కొక్కటిగా వెలికి తీస్తూ ప్రస్తుత ప్రభుత్వం కేసులు కడుతూ విచారణ పేర్ల మీద అధికారం యంత్రంగాల సమయపాలన వృధా చేసే బదులు ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెట్టే ఆధారాలను బయటపెట్టి సమాజం దృష్టిలో గొప్ప అనిపించుకోవచ్చు కదా అని సూటిగా అడిగారు. ప్రభుత్వాలు మారాల్సిన సందర్భం ఏర్పడినప్పుడు ప్రపంచ అందాల పోటీకి తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిన సొమ్ము, గ్రూప్ వన్ ఉద్యోగ నియామకాలపై క్షేత్రస్థాయి విచారణ, మెస్సీతో ఫుట్బాల్ గేమ్ కు సింగరేణి నుండి సేకరించిన సొమ్ము, ప్రజా పాలన పేరు మీద ప్రజా సదస్సులకు ఖర్చు చేస్తున్న భారీ సొమ్ము, కాంట్రాక్ట్ పేర్ల మీద జరిగిన టెండర్ల అక్రమాల గోల్మాలను ఇలా చెప్పుకుంటూ పోతే ప్రస్తుతం కొనసాగిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రభుత్వ ఆర్థిక వ్యతిరేక విధానాలను రాజకీయ దుర్వినియోగాలను, అక్రమంగా కడుతున్న కేసులను విచారణలకు ఆదేశిస్తే ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల పరిస్థితులు ఏం కావాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన కుట్రలే ఇంచుమించుగా అదే పద్ధతి జరుగుతున్నట్లుగా కనిపిస్తుండగా ఒకవైపు బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తుందని దానిని యావత్ నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్న సందర్భంలో ఆంధ్ర పాలకుల కుట్రలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీని నామరూపం లేకుండా చేయాలని తీవ్ర కుట్రలు పన్నుతున్నట్లుగా తెలుగు ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. దానిని సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర సీఎం ప్రజా వేదికలపై వెల్లడించడం పలురకాల ఆత్మగౌరవ విమర్శలకు దారి తీసింది అన్నారు. రాజకీయ నాయకుడైన ప్రతిపక్ష నాయకుడైన వ్యాపారస్తులైన ప్రభుత్వ అధికారులైన జర్నలిస్టులైన, ఉద్యమకారులైన, ప్రజాస్వామ్యవాదులైన, ప్రజా సంఘాలైన వృత్తిపరమైన కేసులలో ఇరుక్కోవడం సర్వసాధారణమని అలా కాకుండా క్రిమినల్ కేసుల్లో అక్రమ కేసుల్లో భూకబ్జాల కేసుల్లో అధికార దుర్వినియోగం కేసుల్లో అక్రమ సంపాదన కేసుల్లో ఆర్థిక లావాదేవీల వ్యాపారాల కేసుల్లో ఆదాయానికి మించిన ఆస్తుల సంపాదన కేసుల్లో ఇరుక్కుని ఎంత ప్రయాసపడిన సమాజం దృష్టిలో నీచమైన స్థితికి దిగజారి పోగలమన్నారు. ప్రభుత్వాలపై ప్రజలకు ఏమాత్రం నమ్మకం లేనప్పటికిని ఇంకా ప్రభుత్వాలు ప్రజల కోసం ఏదో చేస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న సామాన్య కుటుంబాలు మాత్రం దినదినానికి పెరిగిపోతున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూడగడవకుండా అధిక ఇబ్బందులతో వేదనపడే కుటుంబాలు పెద్ద సంఖ్యలో పెరిగిపోతున్నాయన్నారు. పేద ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటామని ప్రతిజ్ఞలు, ప్రమాణాలు చేసిన ప్రభుత్వాలు లక్షల కొద్ది తెల్ల రేషన్ కార్డుల సంఖ్య ఎందుకు పెరుగుతుందో సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. ప్రతిదానిని ఎంక్వైరీలతో పోలుస్తూ విచారిస్తూ సాధించడం వల్ల ప్రభుత్వాలకు దక్కేది ఏమిటో తెలియదు గానీ రాష్ట్ర సాధన కోసం పట్టుదలతో పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీని మాత్రం నామరూపం లేకుండా చేయాలని చూస్తుండడం రాజకీయ అవివేకం అన్నారు. ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి పార్టీని తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఎంతలా అణిచివేయాలని చూస్తున్నారో ప్రజలలో ఆయా పార్టీలకు అంతటి ఆధారాభిమానాలు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారులు విచారణల పేర్ల మీద కేటాయిస్తున్న సమయాన్ని ప్రజల రక్షణ కోసం కేటాయిస్తే ప్రజలకు కాస్తయినా మేలు జరుగుతుందన్నారు. ఉన్నతమైన కేసుల విచారణ అంతే ఉన్నతంగా కొనసాగాలి గాని సంవత్సరాల కాలం పాటు సాగదీస్తూ ప్రజలను ప్రజాస్వామ్య వాదులను ప్రతిపక్ష నాయకులను చిందర వందర చేస్తూ ప్రభుత్వ అధికారుల రూపంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం బలపడాలనుకోవడం పచ్చి అవివేకం అన్నారు. కక్ష సాధింపులను పక్కనపెట్టి తెలంగాణ ప్రజల రక్షణ కోసం సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా పార్టీలు మారిన నాయకులతో ప్రస్తుత ప్రజాప్రతినిధులు చేస్తున్న భూకబ్జాల దందాలు దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో సాగడం లేదని ఇది వచ్చి నిజమని దానిని తెలుగు ప్రజలు ఎంత తీవ్రంగా పరిగణిస్తున్నారో ఇప్పటికే ప్రస్తుత ప్రభుత్వాలకు అర్థమయి ఉంటుందని గుర్తు చేశారు. వేధింపుల వేగం పెరిగిన కొద్దీ ప్రభుత్వం ప్రజల లోపల పలుచనవ్వడం ఖాయం అన్నారు.

# వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం: రాష్ట్రపతి ముర్ము

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

# మేడారంలో భక్తులకు ధరల షాక్.. ఆకాశాన్నంటిన రేట్లు.. చెట్టు నీడకూ అద్దె వసూలు!

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ధరల మోత తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జాతర పరిసరాల్లో నిత్యావసరాల నుంచి బస చేసే గదుల వరకు అన్ని ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కోడి, మేకల ధరలు రెట్టింపు.. భక్తుల జేబులకు చిల్లు

జాతరలో అమ్మవార్లకు మొక్కుగా బెల్లం(బంగారం)తో పాటు కోళ్లు, మేకలను సమర్పించడం ఆనవాయితీ. దీన్నే అదునుగా చేసుకున్న వ్యాపారులు ధరలను విపరీతంగా పెంచేశారు. సాధారణంగా కిలో రూ. 420 పలికే మేకపోతు లైవ్, మేడారంలో రూ. 900 నుంచి రూ. 1000 వరకు విక్రయిస్తున్నారు. ఇక, మటన్ ధర అయితే ఏకంగా రూ. 1500కు చేరింది. బయట మార్కెట్‌లో కిలో రూ. 170-180 ఉండే బ్రాయిలర్ కోడిని ఇక్కడ రూ. 300 నుంచి రూ. 350కి అమ్ముతున్నారు. నాటుకోడి ధర రూ. 700 దాటిపోయింది. జాతర చివరి రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని భక్తులు వాపోతున్నారు.

చుక్కలు చూపిస్తున్న గదుల అద్దెలు

మాంసం ధరలే కాకుండా, బస కోసం ఏర్పాటు చేసుకునే గదుల అద్దెలు కూడా చుక్కలు చూపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేని చిన్న గదులకు సైతం రోజుకు రూ. 6,000 వరకు వసూలు చేస్తున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. కేవలం ఒక్క ఫ్యాన్ మాత్రమే ఉన్న గదికి వేలకు వేలు చెల్లించాల్సి వస్తోంది.

చెట్ల కింద నీడకు సైతం అద్దె

ఇక ఇళ్లు, గదులు దొరకని వారు సేద తీరేందుకు చెట్ల నీడను ఆశ్రయిస్తుంటే, అక్కడ కూడా దోపిడీ తప్పడం లేదు. జాతర పరిసరాల్లోని తోటల యజమానులు చెట్ల కింద నీడను సైతం అద్దెకు ఇస్తున్నారు. ఓ కుటుంబం వంట చేసుకుని, భోజనం చేయడానికి ఒక చెట్టు కింద నీడ కోసం రూ. 1000 వరకు వసూలు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు తప్పనిసరి పరిస్థితుల్లో స్థానికంగానే కొనుగోలు చేయాల్సి రావడంతో, వ్యాపారులు ఈ విధంగా ధరలు పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దోపిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



# బంగారంతో బీ కేర్‌ఫుల్!





**తులం లక్షన్నర దాటడంతో చైన్ స్నాచింగ్లుడ హత్యల వరకూ**
**హైదరాబాద్ లో అంతరాష్ట్ర ముఠాల మకాం,ఒంటరి మహిళలే టార్గెట్**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

నేడు బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుడు కొనలేనంతగా పెరిగిపోయిన పసిడి ధరలు ఇప్పుడు నేరగాళ్లకు కొత్త అవకాశంగా మారాయి. తులం బంగారం ధర రూ.1.61 లక్షలకు చేరుకోవడంతో ఒక్క చైన్ స్నాచింగ్‌తోనే రూ.23 లక్షలు దక్కుతుండటంతో దొంగల ముఠాలు రెచ్చిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు ధరించే వారు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. మెడలో హారాలు, పుస్తెలతాడు,నల్లపూసల దండ,చేతికి గాజులు, నడుముకు వడ్డాణం వంటి బంగారు ఆభరణాలు ధరించడం మహిళలకు సంప్రదాయం,గర్వంగా భావించే విషయం. అయితే ఈ ఆభరణాల ప్రదర్శననే చోరులకు సులభమైన లక్ష్యంగా మారుస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం పది గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.60 లక్షల మార్కును దాటడంతో విలువైన నగలను కాపాడుకోవడం కత్తిమీద సాములా మారింది. మహిళలు పనుల నిమిత్తం బయటకు వెళ్లే సందర్భాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిచయం ఉన్న ప్రాంతాలు, నివాస ప్రాంతాలకు సమీపంలో తిరిగేటప్పుడు పెద్దగా ఇబ్బందులు లేకపోయినా,కొత్త ప్రదేశాలు, విహారయాత్రలు,శివారు ప్రాంతాలు,పొలాల వైపు వెళ్లే సందర్భాల్లో ఎక్కువగా బంగారు ఆభరణాలు ధరించకపోవడమే భద్రతగా మారుతోంది. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే బృందాలుగా వెళ్లాలని, ఒంటరిగా తిరిగే సమయంలో నగలను ధరించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. సెలవుల సందర్భంలో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్‌లో భద్రపరచుకోవాలని సూచిస్తున్నారు.

**హైదరాబాద్‌లో అంతరాష్ట్ర ముఠాల మకాం**

ఇటీవల హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠాలు చెలరేగిపోతున్నాయి. బైక్‌లపై ఇద్దరు,ముగ్గురు సభ్యులతో తిరుగుతూ ఒంటరిగా కనిపించే మహిళలనే టార్గెట్‌గా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారు. ప్రధాన రహదారులు,కాలనీల్లో ఉదయం,సాయంత్రం వేళల్లో పట్టపగలే చైన్ స్నాచింగ్‌లు జరుగుతున్నాయి. ఎదురు తిరిగితే దాడులు చేయడం, కొన్ని ఘటనల్లో హత్యలకూ వెనుకాడని పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.

**నంబర్ ప్లేట్లులేని బైక్‌లు బురకాలు ధరించి దోపిడీలు**

చైన్ స్నాచింగ్‌కు వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకపోవడం గమనార్హం. కొందరు నిందితులు మగవాళ్లే అయినప్పటికీ మహిళల మాదిరిగా బురకాలు, మాస్కులు ధరించి ఈజీ మనీ కోసం దోపిడీలకు పాల్పడుతున్నారు. ఇలా మారువేషాల్లో తిరగడం వల్ల స్థానికులకు అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**సీసీ కెమెరాల్లో చిక్కుతున్నాడ పట్టుకోని పోలీసులు**

చాలా ఘటనలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అవుతున్నప్పటికీ నిందితులను పట్టుకునే విషయంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



బాధితులు ఫిర్యాదులు ఇస్తున్నా తగిన ఫలితం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు నిందితులు పట్టుబడుతున్నా కఠిన చర్యలు లేకపోవడంతో మళ్లీ అదే తరహా నేరాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

రోజుకు వందకు పైగా చోరీలు

రోజుకు 100కు పైగా చైన్ స్నాచింగ్ ఘటనలు జరుగుతున్నాయనే సమాచారం భయాందోళనకు గురిచేస్తోంది. ఇటీవల సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలో ఓ మహిళ ఒంటరిగా వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెపై దాడి చేసి కిందపడేసి మూడు తులాల బంగారు గొలుసును అపహరించారు. అలాగే జహీరాబాద్‌లో కంప్యూటర్ తరగతులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఇద్దరు యువతులలో ఒకరి మెడలోని బంగారు గొలుసును బలవంతంగా లాక్కెళ్లిన ఘటన కలకలం రేపింది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

వివాహాలు, శుభకార్యాలకు వెళ్లే సందర్భాల్లో బంగారానికి ప్రత్యామ్నాయంగా ఒక గ్రాము గోల్డ్ జ్యూవెలరీ ధరించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. నగలు చోరికి గురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే కుటుంబ సభ్యులకు తెలియజేయాలి. సామాజిక మాధ్యమాల్లో బంగారు నగల ప్రదర్శన పూర్తిగా నివారించాలి. పండుగలు, సెలవుల సమయంలో ఇంటికి తాళం వేసే పరిస్థితుల్లో ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

నిఘా వ్యవస్థలో పోలీసు యంత్రాంగం

మహిళలు ఒంటిపై కనిపించే నగలు దృష్టికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగం హెచ్చరిస్తోంది. నిర్మానుష్య ప్రాంతాలు, కొత్త ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లేటప్పుడు బంగారు ఆభరణాలు ధరించకపోవడం ఉత్తమమని చెబుతోంది. భద్రతలో భాగంగా నగరవ్యాప్తంగా పెట్రోలింగ్ కొనసాగిస్తున్నామని, పాత నేరస్థులపై నిఘా పెంచామని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100కు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు మైనారిటీ కళాశాల విద్యార్థుల ఎంపిక



**ఐనవోలు (జై భీమ్ న్యూస్)**

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తంగ్త (టాంగ్ టా) మార్షల్ ఆర్ట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో మైనారిటీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ ఘన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ వస్కుల రాజు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన ఆరెపల్లి డాన్ మరియు మండల సాత్విక్ అనే విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 30వ తేదీన ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్ పోటీల్లో 65 కిలోలు,70 కిలోల విభాగాల్లో వీరు పాల్గొని ప్రథమ స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ, నందనము గ్రామ సర్పంచ్ జెట్టబోయిన రాజు,మండల వినోద్,మునిగల శరత్ విద్యార్థులను అభినందించారు. అలాగే కళాశాల సిబ్బంది అనిత, సరిత,సౌజన్య,విష్ణు,సల్మా, భాస్కర్, అక్బర్లు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వర్,వినోద్లు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం కళాశాలకే కాకుండా రాష్ట్రానికి గర్వకారణమని,జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుతారని అందరూ విశ్వాసం వ్యక్తం చేశారు

## తండ్రి గుండెనే పరుపుగా చేసుకున్న చిట్టితల్లి కదిలించిన ఓ చిత్రం

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



రోడ్డుపక్కన చెట్టు కింద నిద్రిస్తున్న ఓ తండ్రి ఆ తండ్రి గుండెపై నిద్రిస్తున్న చిట్టితల్లిడ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ ఒక్క చిత్రం వేల మాటల్ని మౌనంగా చెప్పేస్తోంది. పది సెకండ్లు ఈ ఫోటోను జాగ్రత్తగా చూస్తే కళ్ళు మసకబారినట్టుగా అనిపిస్తుంది. అసలు మసకబారింది చూపు కాదుడ గుండె నిండిన కన్నీళ్లే కారణం. నేటి కాలంలో ప్రేమ అంటే కోరికలు తీర్చడమని, డబ్బుతో కొలవడమని భావించే పరిస్థితుల్లో ఈ చిత్రం తండ్రి ప్రేమకు నిజమైన అర్థాన్ని చెబుతోంది. కూతురు పుడితే తన తల్లి మళ్లీ పుట్టిందని భావించే వ్యక్తి తండ్రి మాత్రమే.ఠి పుట్టిన రోజు నుంచి బట్టలు, బంగారాలు, పండుగలు, పెళ్లిళ్లు అబ్బాయికంటే అమ్మాయిపైనే ఎక్కువ ఖర్చు అవుతుందని తెలిసినా, ఒక్క రూపాయి లెక్క చేయకుండా కూతురి కళ్ళలో కనిపించే ఆనందమే తన సంపదగా భావిస్తాడు తండ్రి. రెక్కాడితే కానీ డొక్కాడని జీవితంలో కూడాల తన కూతురిని యువరాణిలా చూసుకుంటాడు. ఆ చిట్టితల్లికి తన గుండెనే బంగారు పానుపుగా మార్చుకున్న దృశ్యమే ఈ ఫోటోకు సజీవ నిదర్శనం. ఎంత ఎదిగినా, ఎంత దూరం వెళ్లినా తండ్రి గుండెను ఆనుకుని ఉండే అనుభూతికి సాటి ఏదీ లేదని ఈ చిత్రం గుర్తు చేస్తోంది. అయితే,ల కొన్ని సందర్భాల్లో తండ్రి ప్రేమను అర్థం చేసుకోక, తాత్కాలిక ఆకర్షణల వెనుక పరిగెత్తుతూ తండ్రుల మనసులను బాధపెట్టే ఘటనలు జరుగుతున్నాయన్న ఆవేదన కూడా ఈ చిత్రంతో పాటు వ్యక్తమవుతోంది. అమ్మాయిలు ఒక్కసారి ఆలోచించాలి నీ జీవితాన్ని తన జీవితంగా చేసుకున్న నీ తండ్రిని ఎవరికోసమో బాధపెట్టామా అని. ఇప్పటికైనా తండ్రి దగ్గరకు వెళ్లి ఒక్క మాట "క్షమించు నాన్న" అని చెప్పాలని ఈ చిత్రం నిశ్శబ్దంగా విజ్ఞప్తి చేస్తోంది. పిల్లల పట్ల బాధ్యతతో, నిస్వార్థమైన ప్రేమతో జీవించే ప్రతి తండ్రికి ఈ వార్త అంకితం.

మీ డాక్టర్,బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ఆ ఎస్సై రూటే సప"రేటు".?

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**



ప్రజా సమస్యలపై దృష్టి సారించి వారిచ్చే ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాల్సిన ఓ పోలీస్ అధికారి తన విధుల పట్ల పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన ఆ ఎస్ఐకి ఎందుకో అంత నిర్లక్ష్యం అన్న ప్రశ్నలు సామాన్య జనాల నుండి ఉత్పన్నమవుతున్నాయి. నిత్యం శాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఆ పోలీస్ అధికారి అనేక విమర్శల పాలవుతూ తన స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజల నుండి అసహనం వ్యక్తం అయ్యేలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడో అర్థం కావడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మామూనూరు సబ్ డివిజన్ పరిధి లోని ఆ పోలీస్ స్టేషన్లో ఆ ఎస్సై రూటే సప'రేటు'అన్న చర్చ జోరుగా సాగుతోంది.వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి వెంట ఉన్న ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో భూతగాధాలే టార్గెట్ గా చేసుకొని ఆ పోలీస్ అధికారి అడ్డగోలుగా ఆదాయం పొందుతున్నట్లు సమాచారం. తన వద్దకు వచ్చే భూ పంచాయతీల,ఆస్తుల ధ్వంసం సంఘటనల విషయంలో బాధితులకు ఎలాంటి న్యాయం చేయకపోగా వారిచ్చే ఫిర్యాదులపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండానే పెద్దమనుషులతో సెటిల్ చేసుకోండి అంటూ ఉచిత సలహాలు ఇస్తూ బాధితుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందుకుంటున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.శాంతి భద్రతలు,ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర వ్యాప్తంగా గొప్ప పేరు ఉన్న పోలీసు డిపార్ట్మెంట్ ఇలాంటి పోలీసు అధికారుల వల్ల పోలీసుల పనితీరు ,ప్రతిష్ట అభాసు పాలవుతుందన్న చర్చ జోరుగా సాగుతోంది.ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు మామూనూరు సబ్ డివిజన్ కు చెందిన ఆ పోలీసు స్టేషన్ ఎస్సై ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు..

# క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి






**మానసిక ఒత్తిడి అధిగమించడం క్రీడలతోనే సాధ్యం.**
**ప్రపంచం మొత్తం క్రీడలతో నిండుకుంటుంది.**
**ప్రపంచంలో క్రికెట్ ఆటకు రికార్డు స్థాయిలో ఆదరణ కలదు.**
**జర్నలిస్టుల క్రీడా జబర్దస్త్ గా ఉంది.**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

నేటి ప్రపంచంలో క్రీడలకు ఎక్కడలేని ఆదరణ లభిస్తుందని జై భీమ్ సంస్థల అధినేత డాక్టర్ బరిగెల శివ అన్నారు.కేవలం మానసిక ఉల్లాసం కోసమే కాకుండా మానసిక ఒత్తిడిని శారీరక ఒత్తిడిని తగ్గించడం కోసం ,అధిగమించడం కోసం,క్రీడా స్ఫూర్తి ఎంతగానో దోహదపడగలవని ఆశించారు.ప్రపంచం మొత్తం క్రికెట్ వైపు చూస్తుందని చిన్న పెద్ద తేడా లేకుండా క్రికెట్ ఆటను ఆడడం ప్రతి ఒక్కరు గర్వంగా భావిస్తారని తెలిపారు.బుధవారం రోజు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ మైదానంలో నిర్వహించబడిన క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా ఉత్సాహభరితంగా స్నేహపూర్వకంగా జరిగాయని తెలిపారు.

మ్యాచ్ వివరాలు.

తార్నాక థండర్స్ ఘన విజయం సాధించింది.సెంట్రల్ జోన్ వారియర్స్‌పై ఉత్కంఠ పోరులో లక్ష్య ఛేదనం

సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్

దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతి, ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను ప్రజల్లో విస్తరించాలన్న నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా నిర్వహిస్తున్న పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్2026 కార్యక్రమంలో భాగంగా జరిగిన మీడియా క్రికెట్ లీగ్లో తార్నాక థండర్స్ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది.జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏబీవీ ఫౌండేషన్ ఈ క్రీడా వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో జింఖానా గ్రౌండ్ వేదికగా జరిగిన తార్నాక థండర్స్‌సెంట్రల్ జోన్ వారియర్స్ మ్యాచ్‌లో జట్టు నిర్దేశించిన 10 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని తార్నాక థండర్స్ ధైర్యంగా ఛేదించి ఉత్కంఠభరిత విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తార్నాక థండర్స్ జట్టు సమిష్టి ఆటతీరుతో ఆకట్టుకుంది. కెప్టెన్ రాజు (రాజ్ న్యూస్) అద్భుతంగా 81 పరుగులు చేసి జట్టు విజయానికి బలమైన పునాది వేశారు. కీలక సమయాల్లో అన్ని విభాగాల్లో సమన్వయంతో ఆడిన తార్నాక థండర్స్ ఆటగాళ్లు అభిమానుల ప్రశంసలు అందుకున్నారు.

తార్నాక థండర్స్ జట్టు సభ్యులు..

కెప్టెన్ రాజు రాజ్ న్యూస్ (81 పరుగులు) డాక్టర్ బరిగెల శివ జై భీమ్ టీవీ చైర్మన్ (హైట్రిక్, 3 ఫోర్స్)

తిరుమల్ రెడ్డి ఎన్టీవీ, వెంకట్ 99 టీవీ, ఫణి ఏబీఎన్, కిరణ్ టీవీ9, గణేష్ ఈటీవీ. హరీష్ హెచ్ఎంటీ., రసింహ రాజు సాక్షి టీవీ, జాఫర్ 1టీవీ, జీవన్ రెడ్డి మెట్రో టీవీ, విశ్వం గౌడ్ క్యూ న్యూస్, విజయ్ మహా న్యూస్, దినేష్ బిగ్ టీవీ

రవి జై భీమ్ టీవీ

ఈ విజయం ద్వారా మీడియా రంగంలో ఉన్న క్రీడాకారుల ప్రతిభ మరోసారి రుజువైంది. పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్2026 ద్వారా క్రీడలకు లభిస్తున్న ప్రోత్సాహం భవిష్యత్‌లో మరింత ఉత్సాహాన్ని నింపనుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## రామకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ఎం.ఆర్.పి.ఎస్ (ఎం ర్ పి స్) నాయకుల తనిఖీ

**ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వసతుల లేమిపై కూటమి ప్రభుత్వానికి విన్నపం**



**(ఆంధ్రప్రదేశ్ జై భీమ్ న్యూస్)**

సత్తెనపల్లి:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ర్ పి స్) వ్యవస్థాపకులు మాన్య ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల జార్జి మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం గురుకుల బాయ్స్ పాఠశాలను ఎం.ఆర్.పి.ఎస్ బృందం సందర్శించింది.

సమస్యల నిలయంగా గురుకులం పాఠశాలలోని పరిస్థితులను పరిశీలించిన ప్రిన్సిపాల్ దురుసు ప్రవర్తన ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విద్యార్థులను అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు నాయకుల దృష్టికి తెచ్చారు. దీనిపై వివరణ కోరేందుకు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదని, నేరుగా కలిసినప్పుడు కూడా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని నాయకులు మండిపడ్డారు. పాఠశాలలోని డైనింగ్ హాల్, బాత్రూమ్స్ మరియు బెడ్స్ ఉన్న గదులను పరిశీలించగా ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస పరిశుభ్రత లేకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించగా, పనిచేసే వారు లేరంటూ సాకులతో తప్పించుకుంటున్నారని ప్రిన్సిపాల్ తమను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారని విద్యార్థులు సైతం నాయకుల వద్ద వాపోయారు.

ప్రభుత్వానికి డిమాండ్

“విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ఇలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి రామకృష్ణాపురం గురుకుల పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలి“ అని ఎం.ఆర్.పి.ఎస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ, పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్ మాదిగ, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల జార్జి మాదిగ పాల్గొన్నారు. అలాగే ముప్పాళ్ళ మండల అధ్యక్షులు పెనములూరి నాగేంద్ర బాబు, నరసరావుపేట మండల అధ్యక్షులు వేశపోగు తిమోతి మాదిగ, నాదెండ్ల మండల అధ్యక్షులు కోట ప్రభుదాస్ మాదిగ, గద్దల ఏసుదాస్, చిలక జక్రయ్య, కందుల లాభాను, చింతపల్లి నాగరాజు, చింతపల్లి శ్రీనివాస్, చింతపల్లి బాబు, కందుల శ్రీకాంత్ తదితర ఎం.ఆర్.పి.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఐపీఎస్ జేడీ లక్ష్మీనారాయణ భార్యను మోసం చేసిన సైబర్ నేరగాళ్ల అరెస్ట్



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ట్రేడింగ్ మీద అవగాహన లేక భర్త జేడీ లక్ష్మీనారాయణ సహాయం తీసుకొని రూ.2.58 కోట్లు పోగొట్టుకున్న ఊర్మిళ ఊర్మిళ వాట్సప్ నంబరుకు గత ఏడాది నవంబర్ నెలలో స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఒక లింక్ వచ్చింది. తమ సంస్థలో పెట్టుబడి పెడితే 500 రెట్లు ఆదాయం వస్తుందని ఆశ చూపిన సైబర్ నేరగాళ్లుట్రేడింగ్ మీద అవగాహన లేకపోవడంతో భర్త జేడీ లక్ష్మీనారాయణ సహాయం తీసుకున్న ఊర్మిళడిసెంబర్ 24 నుండి జనవరి 5 వరకు 19 విడతలుగా రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించి 2 కోట్ల రూపాయల లాభం వచ్చినట్లుగా నమ్మించిన సైబర్ నేరగాళ్లువిత్ డ్రా చేసుకోవాలంటే మరికొంత సొమ్ము చెల్లించాలని చెప్పడంతో మోసపోయామని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ నేరానికి పాల్పడ్డ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన నలుగురు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క)

**మీడియా ప్రతినిధులకు టీషర్టుల పంపిణీ**

**ములుగు, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



సమ్మక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన బాధ్యత మీడియాపై ఉందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో బుధవారం జాతరను కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తుల రాక రోజురోజుకు విపరీతంగా పెరుగుతోందని తెలిపారు. ములుగు జిల్లాలో నిర్వహించే ఈ మహాజాతరలో ప్రస్తుత సంవత్సరం అనేక అభివృద్ధి చర్యలు చేపట్టినప్పటికీ, ఆదివాసీల అస్థిత్వం, ఆత్మగౌరవం, సంప్రదాయ పూజా విధానాల్లో ఎలాంటి మార్పు చేయకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామని స్పష్టం చేశారు. జాతరకు భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్ల విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు విస్తృతంగా మెరుగుపరిచినట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మలను తీసుకొచ్చే విధానం, పూజా కార్యక్రమాల్లో ఎటువంటి మార్పు జరగలేదని మంత్రి పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ఈ సంవత్సరం ముందుగానే 40 రోజుల పాటు సరిపడా ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తులకు అవసరమైన టాయిలెట్లు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ కోసం అదనపు సిబ్బందిని ముందుగానే జాతర ప్రాంతంలో నియమించినట్లు చెప్పారు. ఇప్పటివరకు సుమారు 20 లక్షల మంది భక్తులు జాతరకు వచ్చారని అంచనా వేశామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరను కవర్ చేసే అవకాశం పాత్రికేయులకు లభించడం అదృష్టమని పేర్కొన్న మంత్రి, జాతర యొక్క ఔన్నత్యం, గొప్పతనాన్ని ప్రపంచానికి మీడియా ద్వారా చాటి చెప్పాలని కోరారు. రాబోయే జాతర నాటికి మీడియా కోసం ప్రత్యేకంగా పెద్ద హాల్‌తో పాటు మరింత మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్, వివిధ మీడియా సంస్థలకు చెందిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డాక్టర్ బి. రవీంద్ర నాయక్, డైరెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ**

**హన్మకొండ, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**




శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు అగ్రం పహాడ్ జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించడం మన బాధ్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ బి. రవీంద్ర నాయక్ తెలిపారు. జాతర సందర్భంగా చికిత్సకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉంచడంతో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జాతర కోసం ప్రత్యేకంగా కటాక్షపూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ఆత్మకూరు వైద్యాధికారి డాక్టర్ స్పందనను అడిగి శిబిరాల నిర్వహణ, అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. మేడారం ప్రధాన రహదారిపై ఉన్న ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24/7 వైద్య సేవలు అందించాలని, 108 అంబులెన్స్ సేవలు మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్లతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన మొత్తం (22) వైద్య శిబిరాల్లో భక్తులకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచనల మేరకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు డాక్టర్ స్పందన డైరెక్టర్ కి వివరించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య గారు అగ్రం పహాడ్ జాతరను సందర్శించి తగు సూచనలు అందించారని, అలాగే ఈరోజు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆత్మకూరు మండలంలోని (6) వైద్య శిబిరాలను సందర్శించినట్లు తెలిపారు. డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు జాతరలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు, అగ్రంపాడు ప్రధాన వైద్యశాలలో (10) పడకలు, అత్యవసర మందులతో పాటు ప్రజల అవగాహన కోసం ఆరోగ్య ప్రదర్శనశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. మాధవరెడ్డి, జునేడి, హెచ్.ఈ.ఓ. కె. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని కుటుంబానికి అండగా ఎర్రబెల్లి దయాకర్ రావు





**కొడకండ్ల, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మొండ్రాయి ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దౌపాటి నర్సయ్య అనారోగ్యంతో అకాలంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి, ఈ కష్ట సమయంలో కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు మండల, గ్రామ స్థాయి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో ఆయుష్ వైద్య సేవలు

**6 వేల మందికి పైగా భక్తులకు ఉచిత చికిత్స**

**మేడారం, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

శ్రీ సమ్మక్కసారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయుష్ వైద్య శిబిరం ద్వారా 6 వేల మందికి పైగా భక్తులు ఉచితంగా చికిత్స పొందారు. జనవరి 6 నుంచి ప్రారంభమైన ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్న భక్తులు ఆయుష్ శిబిరాన్ని అధికంగా ఆశ్రయిస్తున్నారని వైద్యులు తెలిపారు. ఒక్కరోజే 828 మందికి చికిత్స అందించగా, వారిలో ఆయుర్వేదం 286 మంది, యునానీ 223 మంది, హోమియోపతి 329 మంది ఉన్నారు. దుష్ప్రభావాలు లేని సంప్రదాయ వైద్య విధానాలపై భక్తుల్లో విశ్వాసం పెరుగుతుండటంతో శిబిరానికి వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. శిబిరంలో 3 మంది ఆయుష్ వైద్యులు, ఫార్మాసిస్టులు సహా 25 నుంచి 30 మంది సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ, అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి చికిత్స అందిస్తున్నారు.



# జూనియర్ సివిల్ జడ్జిల పోలీస్ అకాడమీ సందర్శన






**హైద్రాబాద్, జనవరి 28, 2026 (జై భీమ్ న్యూస్)**

నూతనంగా నియమితులైన 11 మంది జూనియర్ సివిల్ జడ్జిలు, జ్యూడిషియల్ అకాడమీలో శిక్షణలో భాగంగా బుధవారం ఉదయం ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీని సందర్శించారు. నేర న్యాయ వ్యవస్థలో కీలక భాగస్వాములైన పోలీస్, ప్రాసిక్యూషన్, కరెక్షన్ విభాగాల పాత్రపై అవగాహన పెంపొందించుకునే లక్ష్యంతో ఈ స్టడీ టూర్ నిర్వహించబడింది. సందర్శనలో భాగంగా ట్రైనీ జూనియర్ సివిల్ జడ్జిలు ముందుగా అకాడమీ ఉన్నతాధికారులతో సెమినార్ హాలులో నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి. కవిత, అసిస్టెంట్ డైరెక్టర్లు ఘంటా వెంకట్రావ్, శ్రీనివాసరెడ్డి, నరహరి, ఫోరెన్సిక్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డా. ధనజ, లా ఫ్యాకల్టీ సభ్యులు డా. రవికుమార్, వరలక్ష్మి, అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత మాట్లాడుతూ, అకాడమీలో ఇండక్షన్ మరియు ఇన్-సర్వీస్ ట్రైనీలకు అందిస్తున్న ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణ విధానాలు, అలాగే అకాడమీ సాధించిన జాతీయ, అంతర్జాతీయ అవార్డులు మరియు ఐఎస్‌ఓ సర్టిఫికేషన్లు గురించి వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఘంటా వెంకట్రావ్ ఇండోర్ సబ్జెక్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ, క్రిమినల్ జస్టిస్ సిస్టంలో భాగమైన వివిధ విభాగాలు చట్టబద్ధంగా పరస్పరం ఎలా సమన్వయంతో పనిచేయాలి అనే అంశాలపై స్పష్టత ఇచ్చారు. క్రిమినల్ కేసుల దర్యాప్తు విధానాలపై జడ్జిలు అడిగిన ప్రశ్నలకు అసిస్టెంట్ డైరెక్టర్లు సమగ్ర సమాధానాలు అందించారు. లా ఫ్యాకల్టీ సభ్యులు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఫిజికల్ ఫిట్‌నెస్ శిక్షణ అంశాలపై అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి. శ్రీనివాసరావు వివరించారు. అనంతరం ట్రైనీ జడ్జిలు అకాడమీ ప్రాంగణంలో ఉన్న ఆచార్య నాగార్జున గ్రంథాలయం, డాక్టర్ హాంకిన్స్ మ్యూజియం, ఫోరెన్సిక్ ల్యాబ్, ఫైరింగ్ రేంజ్‌లు, అలాగే ఇంటర్నేషనల్ & సీనియర్ ఆఫీసర్స్ మెస్, కె.ఎస్. వ్యాస్ జూనియర్ ఆఫీసర్స్ మెస్, పలు ఆడిటోరియంలను సందర్శించారు. అదేవిధంగా శిక్షణా గ్రౌండ్స్, క్రీడాభవనం, జిమ్‌లు, కోర్టులు పరిశీలించి అక్కడి సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అకాడమీలో ఉన్న జాతీయ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలపై జూనియర్ సివిల్ జడ్జిలు ప్రత్యేక ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పీ. సతీష్ లైజన్ ఆఫీసర్‌గా వ్యవహరించి, ట్రైనీ జడ్జిలకు అకాడమీలోని వివిధ విభాగాలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న విభాగాల ఇంచార్జీలు ఐటీ ఎస్ఐ శేఖర్, అడ్మిన్ ఇన్స్పెక్టర్ మహేష్, క్యూ.ఎం. శ్రీనివాస్ తదితరులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరంగల్ లోని చారిత్రక ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**వరంగల్ కోటలో నూతన పురావస్తు మ్యూజియం అభివృద్ధిపై సమీక్ష**



**వరంగల్, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ లోని చారిత్రక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ కోటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పురావస్తు మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఇతర అధికారులతో కలిసి మ్యూజియం అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్‌పాయ్, సీపీవో అజిత్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు, టార్చ్ (టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్) కార్యదర్శి అరవింద్ ఆర్య, తదితరులు పాల్గొని, వరంగల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరంగల్ పురావస్తు మ్యూజియంను వరంగల్ కోటలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వరంగల్ కోటతో పాటు పరిసర వారసత్వ ప్రాంతాల్లో చేపట్టవలసిన మరమ్మత్తులు, అభివృద్ధి పనుల అంచనాల కోసం కుడా ఇంజనీరింగ్ విభాగం, హెరిటేజ్ శాఖలు సంయుక్తంగా త్వరలోనే స్థల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. వరంగల్ కోటలోని మ్యూజియం అభివృద్ధి లో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మొగిలిచర్లలోని ఏకవీర దేవాలయ పునరుద్ధరణ, శాయంపేటలోని పాంచాలరాయ ఆలయ అభివృద్ధి, వరంగల్ కోటలోని శంభుని గుడి పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వరంగల్ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీఓ సుమ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు ఇంచార్జ్ టూరిజం ఆఫీసర్ అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి





**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**

**హన్మకొండ, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా అగ్రంపహాడ్ లో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని అగ్రంపహాడ్‌లో జరుగుతున్న జాతరను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగేశ్వరరావు, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఇతర జిల్లా అధికారులతో కలిసి జాతర నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అదనపు కలెక్టర్ సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులు అమ్మవార్ల దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంగా సూచించారు. అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ, జాతర కాలంలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అలాగే భక్తులకు అవసరమైన తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు. జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో క్రమబద్ధమైన ఏర్పాట్లు, సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అమ్మవార్ల జాతరను భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర తొలి రోజే విషాద ఛాయలు

**జంపన్నవాగులో భక్తుడు మృతి మేడారం వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా, తల్లీకూతుళ్లు మృతి**



**మేడారం, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా మేడారంలో జరుగుతున్న ప్రపంచ ప్రసిద్ధ సమ్మక్కసారలమ్మ మహాజాతర తొలి రోజే వరుస విషాద ఘటనలు చోటుచేసుకోవడంతో భక్తులతో కళకళలాడాల్సిన జాతర వాతావరణం ఒక్కసారిగా విషాదంలోకి మారింది. ఒకవైపు పుణ్యస్నానం సమయంలో భక్తుడు ప్రాణాలు కోల్పోగా, మరోవైపు జాతరకు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదంలో తల్లీకూతుళ్లు మృతి చెందడం అందరినీ కలచివేసింది. జనవరి 28న పవిత్ర జంపన్నవాగులో సంప్రదాయం ప్రకారం పుణ్యస్నానం ఆచరించేందుకు దిగిన మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ (45) అనే భక్తుడు నీటి ప్రవాహంలో చిక్కుకుని మృతి చెందాడు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్ల దర్శనార్థం మేడారానికి వచ్చిన కిరణ్, వాగులో స్నానం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా నీటి ప్రవాహం పెరగడంతో కాళ్లు జారి లోతులోకి వెళ్లిపోయాడు. కళ్లముందే ఈ దుర్ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు, సమీపంలోని భక్తులు తీవ్ర షాక్‌కు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, అధికారులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. జాతర ప్రారంభ వేళ చోటుచేసుకున్న ఈ ఘటన భక్తుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇదే రోజు మరో ఘోర ప్రమాదం కూడా చోటుచేసుకుంది. మేడారం మహాజాతరకు వెళ్తున్న ట్రాక్టర్ మహాముత్తారం మండలం బోర్ల గూడెం సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆసిఫాబాద్ (డి) జిల్లా కౌటాల మండలం ముత్తంపేటకు చెందిన లక్ష్మీ (45), ఆమె కుమార్తె అక్షిత (21) అక్కడికక్కడే మృతి చెందారు. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న మరో మహిళకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో సుమారు 25 మంది వరకు భక్తులు ఉన్నట్లు సమాచారం. వాహనం కిక్కిరిసిగా ఉండటం, వేగం, రహదారి పరిస్థితులే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు. మేడారం మహాజాతర తొలి రోజే వరుసగా జరిగిన ఈ విషాద ఘటనలు భక్తుల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో పుణ్యస్నాన ప్రాంతాల్లో గట్టి భద్రత, వాగుల వద్ద నిరంతర నిఘా, హెచ్చరిక బోర్డులు, ప్రయాణ మార్గాల్లో వాహనాల నియంత్రణ, ట్రాక్టర్లులారీల్లో అధికంగా ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. అమ్మవార్లకు మొక్కులు తీర్చుకునేందుకు భారీగా తరలివస్తున్న ఈ మహాజాతర, విషాద ఘటనల నీడలో కొనసాగడం అందరినీ కలచివేస్తుండగా, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి మిగతా జాతర రోజులు ప్రశాంతంగా సాగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

# ఆపదలో అండగా ఉంటాం

**మైలారం నిరుపేద యువకుడికి ఆర్థిక సహాయం చేసిన లక్ష్మణ్ అన్నా ఫౌండర్స్ మానవత దృక్పల్పంతో 15000/- హార్థిక సహాయం చేసిన పెద్దలు & యువకులు**



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

గత 15 రోజుల నుండి పేరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న వికారాబాద్ జిల్లా దోమ మండలం మైలారం గ్రామానికి చెందిన మల్కాపురం వెంకటేష్, పెరాలసిస్ వ్యాధి అటాక్ కావడంతో ఇంటికి పెద్ద దిక్కు తండ్రిని కోల్పోవడంతో, సంసారం తన భుజాలపై వేసుకొని దినసరి పేయిటింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పెరియాలసిస్ వ్యాధి ఎటాక్ కావడంతో మంచాలకే పరిమితమైపోయాడు. తన తండ్రి మల్కాపూర్ నరసయ్య మరణించడంతో, ఆర్థిక పరిస్థితి బాగాలేదని పెద్దగా వెనకాల ఆస్తులు ఏమి లేవని తల్లి కూడా దినసరి కూలి కావడంతో దీన స్థితిలో ఆర్థిక సహాయం కోసం వేచి చూడడం. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మణ్ అన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం రూ. 15000 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్స్ సాలేటి వెంకటేష్, బహుజన ఉద్యమకారులు గార్లపల్లి మల్లన్న, శివాని లక్ష్మణ్, ఎమ్మెల్యే వెంకటేష్, శివాని మల్లేష్, దోరెపల్లి శ్రీనివాస్, బాబు, శివాని చెన్నయ్య, శ్రీను, ఆనంద్, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మైలారం సర్పంచ్ భర్త రాముల నాయక్, ఎదురే యాదయ్య, రత్నయ్య, బోయిని రమణయ్య, హనుమంతు నాయక్, పేంటు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టీని పదే పదే వేడి చేసి తాగుతున్నారా?

పొద్దున్నే లేవగానే చాలా మందికి బెడ్ కాఫీ, లేదా టీ చుక్క పడందే పొద్దు పొడవదు.. టీలో ఏముందో తెలియదు కానీ జనాలు ధనిక, పేద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా టీని ఆస్వాదిస్తారు..అందుకే మనకు గల్లీకి రెండు, మూడు టీ కొట్లు ఉంటాయి.. అయితే టేస్ట్ బాగుంది కదా అని టీని పదే పదే తాగడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.. ఇకపోతే టీని పదే పదే వేడి చేసి తాగడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.. మళ్లీ మళ్లీ వేడి చేసే టీని తాగడాన్ని ఎందుకు నివారించాలంటే.. వేడి చేసి తాగే టీలో పోషకాలు నశిస్తాయి.. రుచి మారిపోవడం మాత్రమే కాదు వాసన కూడా తగ్గిపోతుంది.. ఫ్రెష్ గా తయారు చేసిన కప్పు టీ కంటే మళ్లీ వేడి చేసినప్పుడు సిప్ చేసే టీ టేస్టు పెద్దగా వుండదు. టీని నాలుగు గంటల పాటు కాచుకున్న తర్వాత, మళ్లీ వేడి చేసి తీసుకోకపోవడమే మంచిది. ఈ సమయంలో, బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది.. ఇకపోతే ఈ టీని కేవలం ఒక గంట లేదా రెండు గంటలు వరకే వుంచి ఒక్కసారి మాత్రమే వేడి చేసుకుని తీసుకోవచ్చు. పాలతో పంచదారను కలిపినప్పుడు, ఆ టీ వేగంగా చెడిపోవడానికి దారితీస్తుంది. ఇది తలనొప్పి లేదా కడుపునొప్పి వంటి దుష్ప్రభావాలకు కారణమవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. అందుకే టీని ఒక్కసారి చేస్తే అప్పుడే తాగాలి.. మళ్లీ మళ్లీ వేడి చేసి తాగితే ప్రమాదాలను కొని తెచ్చుకున్నట్లే..

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %ఆ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యాశారదా





వరంగల్, 28 జనవరి 2026(జై భీమ్ న్యూస్)


వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల్లో ఏర్పాట్లపై సమీక్ష వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాల్లో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలనే లక్ష్యంతో కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా హెల్ప్ డెస్క్, స్క్రూటినీ కౌంటర్, హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్లకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకునేలా మార్గదర్శనం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన వార్డు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, అక్కడ ఉన్న రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి నామినేషన్లు స్వీకరించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరిగాయా, అవసరమైన పత్రాలు, వార్డు రిజిస్టర్లు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని, వేచి ఉండే సమయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు హాజరైతే ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించగా, ఒక్కొక్కరిని పిలిచి క్రమబద్ధంగా స్క్రూటినీ చేపడతామని, మిగతా వారు వేచి ఉండేందుకు కార్యాలయాల వెలుపల షామియానాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. నేటి నుంచి (బుధవారం) ఆయా మున్సిపాలిటీల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని, ఇందుకోసం అన్ని రకాల మౌలిక సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లను స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వచ్చే నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమ, ఉమారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!



వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్త భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.